01ATP27_01ATP27.qxd 27-04-2023 PM 10:57 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 28 ఏప్రిల్ 2023 పేజీలు : 04


# బాధితులకు అండగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

**- బాధితులకు ఆగమేఘాల మీద సహాయం అందించిన జిల్లా కలెక్టర్ గౌతమి - సీఎం ఆదేశాలపై తక్షణ చర్యలు**





కలెక్టర్ చేతులు మీదుగా సాయం అందుకుంటున్న పి.అరుణ , యోగేశ్వరి , భవాని






కలెక్టర్ చేతులు మీదుగా సాయం అందుకుంటున్న చాకలి నవ్య , ఎ.నారాయణమ్మ , జి.రామాంజి , బి.గంగయ్య



సాయం అందుకుంటున్న ఎస్.నబీరసూల్

**అనంతపురం, ఏప్రిల్ 27 ప్రభతవార్త బ్యూరో**

నార్పల పర్యటనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి తమకు న్యాయం చేయాలని బాధితులు విన్నవించుకున్న ఒక రోజు గడవక ముందే ఆగమేఘాల మీద జిల్లా కలెక్టర్ గౌతమి చర్యలు తీసుకున్నారు. సీఎం జగన్ ఆదేశం మేరకు బాధితులకు అండగా నిలిచారు. అనంతరం జిల్లా పర్యటనలో అనారోగ్య బాధితులకు కలిసి నేరుగా వారి సమస్యలను తెలుసుకుని అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో గురువారం బాధితులతో మాట్లాడి అవసరమైన సాయం అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అందించడం విశేషం. వారి వివరాలు....

**డి.రాజు, పి.అరుణ :** రాజు, అరుణల కుమారుడు ధనుష్ జెనెటికల్ సమస్యలతో బాధపడుతున్నాడని సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఆ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం, ధనుష్‌కు అవసరమైన వైద్య చికిత్సలు ఉచితంగా చేయించాలని నిర్ణయం.

**యోగేశ్వరి :** యోగేశ్వరి భర్త రంగారెడ్డి ప్రమాదంలో మరణించారని, ఇద్దరు కుమారులతో తనకు కుటుంబ పోషణ భారంగా మారిదని సిఎం దృష్టికి తీసుకురావడంతో ఆమె కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం.

**రామచంద్ర, భవాని :** రామంచద్ర సోదరి భవాని కుమారుడు బాలచంద్ర (11) అంగవైకల్యంతో బాధపడుతున్నాడని సిఎం దృష్టికి తీసుకురావడతో ఆమె కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం, వీల్ చైర్ అందించారు.

**చాకలి నవ్య :** ఇటీవల జరిగిన కెమికల్ బ్లాస్ట్‌లో తన భర్తను కోల్పోయానని, ఇద్దరు చిన్న పిల్లలతో తన కుటుంబ పోషణ భారంగా మారిందని సీఎం దృష్టికి తీసుకురావడంతో ఆమె కుటుంబానికి రూ.7 లక్షల సాయం.

**ఎ.నారాయణమ్మ :** .తన కుమారుడు జశ్వంత్‌రెడ్డి (6) తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సీఎం దృష్టికి తీసుకురావడంతో ఆమె కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం, ఉచితంగా చికిత్స

**జి.రామాంజి :** విద్యుత్ శాఖలో టెంపర్వరీగా పని చేస్తున్న తనకు విద్యుత్ షాక్‌తో కుడి చెయ్యి కోల్పోయానని, సీఎం దృష్టికి తీసుకురాగా, ఆ కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం, విద్యుత్ శాఖలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా కాంట్రాక్టర్ ఉద్యోగం.

**వి.అమర్‌నాథ్‌రెడ్డి :** రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి, తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సీఎం దృష్టికి తీసుకురాగా ఆ కుటుంబానికి లక్ష ఆర్థిక సాయం.

**బి.గంగయ్య :** తన భార్య నాగలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సీఎం దృష్టికి తీసుకురాగా ఆయన కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం, వీల్ చైర్

**బి.కొండారెడ్డి :** కన మేనల్లుడు చేతన్ రెడ్డి కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్నట్లు సీఎం దృష్టికి తీసుకురాగా ఆయన కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం.

**ఎస్.నబీరసూల్ :**తనకు వైకల్యం కారణంగా ట్రైసైకిల్ ఇవ్వాలని సీఎం దృష్టికి తీసుకురాగా ఆయనకు ట్రైసైకిల్ అందజేసిన అధికారులు

సీఎం ఆదేశాలతో బాధితులకు సాయం చేసిన జిల్లా కలెక్టర్; సీఎం స్పందనతో బాధిత కుటుంబాలు సంతోషాన్ని వ్యక్తం చేశాయి. తమ సమస్యపై ఇంత త్వరగా ముఖ్యమంత్రి స్పందించడం జీవితాతం మరువలేమన్నారు.

# వైయస్ జగన్‌లో కొత్తదనం



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

- మార్పు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది
- నేతలతో మమేకం
- క్యాడర్‌లో పెరుగుతున్న జోష్
- నార్పల పర్యటన ఉదాహరణ
- రెండు గంటలకుపైగా నేతలతో భేటి
- సమస్యలను శ్రద్ధగా ఆలకించిన సీఎం
- అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు
- ఇక జిల్లా పర్యటనలు వేగవంతం

**అనంతపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలో కొత్తదనం కనిపిస్తోంది. గతంతో పోల్చుకుంటే మార్పు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇక నుంచి వైసీపీ క్యాడర్‌లో జోష్ నింపే విధంగా వారితో మమేకమై పనిచేసేటట్లు ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. పార్టీ కీలక నేతలే కాకుండా ద్వితీయ, జిల్లా స్థాయి నాయకుల సమస్యలను, వారి సూచనలను సీఎం ఓపికగా వింటుండటం విశేషంగా పార్టీ శ్రేయోభిలాషులు చెబుతున్నారు. ముఖ్యమైన సమస్యలను స్థానిక నేతలు లేవనెత్తినప్పుడు జిల్లాస్థాయి, మండల స్థాయి అధికారులకు అక్కడికక్కడే సీఎం ఆదేశాలు ఇస్తున్నారు. రాష్ట్రస్థాయిలో చేయాల్సిన పనులు ఉంటే తన ద్వారా ఫాలోఅప్ చేయాలని తన పిఎలకు, పిఎస్‌లకు చకచక సీఎం ఆదేశాలు ఇవ్వడం చర్చనీయంశగా మారింది. ఇందుకు ఉదాహరణ అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పలలో బుధవారం జరిగిన సీఎం పర్యటనే ఇందుకు ఉదాహరణగా పార్టీ వర్గీయులు చెబుతున్నారు. నార్పలలో జగనన్న వసతి దీవెన కార్యక్రమం కింద రాష్ట్రంలోని విద్యార్థులకు బటన్ నొక్కి వారి ఖాతాలకు డబ్బులు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో సీఎం పాల్గొని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యావ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు వైసీపీ ప్రభుత్వం చేసిన పథకాలను వివరంగా వివరించి వారిని ఆకట్టుకునే విధంగా సీఎం మాట్లాడటం గమనార్హం. బహిరంగ సభ ముగిసిన తర్వాత హెలీప్యాడ్ వద్ద జిల్లా స్థాయి నాయకులతో పాటు ద్వితీయ శ్రేణి నాయకులు, ఇతర ముఖ్యమైన నాయకులతో దాదాపు 2 గంటలకుపైగానే సీఎం ఓపికగా మాట్లాడి వారి సమస్యలు విని పార్టీ బలోపేతం కోసం వారి సూచనలు విని, వారి భుజం తట్టి సీఎం చక్కగా మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది. సీఎం మాట్లాడిన తీరుతో వైసీపీ నాయకులు ఆనందానికి గురవుతున్నారు. ఇదే విధంగా రాబోయే రోజుల్లో మరింత ఎక్కువ కొనసాగిస్తే పార్టీ నాయకుల్లో జోష్ మరింత పెరుగుతుందని అభిప్రాయ పడుతున్నారు. నార్పల హెలీప్యాడ్ వద్ద ప్రత్యేకంగా వేసిన టెంటులో పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులతో బొకేలను స్వీకరించి వారు మనస్సు విప్పి మాట్లాడే విధంగా సీఎం అవకాశం కల్పించారు. కేవలం ఫోటోలకే ఫోజులు ఇవ్వకుండా ప్రతి ఒక్కరితో రెండు మూడు నిమిషాలు టైం కేటాయించిన వారు కూడా ఉన్నారు. నార్పలలోనే దాదాపు 180 నుంచి 200 దాకా ద్వితీయ శ్రేణి నాయకులు, జిల్లాస్థాయి నాయకులు సీఎంను కలుసుకోవడం విశేషం. మొదట్లో ముందుగా 120 మందికి మాత్రమే పాసులు ఇచ్చినప్పటికీ చివరకు ఆ పాసుల సంఖ్య 200లకు చేరినట్లు తెలియవచ్చింది. జిల్లా కలెక్టర్ గౌతమితోపాటు, ఆర్డిఓ కూడా అర్జీ దారుల సమస్యలను బట్టి కూడా చివరి నిమిషంలో పాసులు తీసుకుని సీఎంను కలిసిన వారు కూడా ఉన్నారు. మొదట్లో శింగనమల నియోజకవర్గం వారికి మాత్రమే సీఎంను కలిసే విధంగా ఏర్పాటు చేశారు. అయితే చివరకు ఇతర నియోజకవర్గాలకు చెందిన క్రియాశీలక నాయకులు, ఇతర ముఖ్యులు కూడా సీఎంను కలిసేందుకు పాసులు ఇవ్వాల్సి వచ్చింది. శింగనమలతోపాటు అనంతపురం, తాడిపత్రి, రాప్తాడు, గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన వారు సీఎంను కలిసినట్లు తెలియవచ్చింది. శింగనమల, అనంతపురం అర్బన్ నియోజకవర్గం వారే ఎక్కువ మంది సీఎంను కలిసినట్లు తెలియవచ్చింది. కొంత మంది సీఎం రిలీఫ్ ఫండ్, ఇతర ఆరోగ్య సమస్యలు, సామాజిక సమస్యలపైన దాదాపు 30 మంది సీఎంను కలిసినట్లు తెలియవచ్చింది. సీఎంను కలిసేందుకు పాసులు తీసుకున్న ద్వితీయ శ్రేణి, జిల్లా స్థాయి నాయకుల్లో మెజార్టీ సంఖ్య ఎలాంటి అర్జీలు లేకుండా అభిమానంతో సీఎంను కలవడానికి వచ్చి సీఎంతో చక్కగా మాట్లాడి సంతృప్తి చెందినట్లు తెలుస్తోంది. సీఎంకు తమ అభిప్రాయాలను మనస్సు విప్పి చెప్పేందుకు అవకాశం రావడంతో వారి ఆనందానికి హద్దులు లేవని ఓ ప్రజాప్రతినిధి అభిప్రాయ పడ్డారు. కొందరు ద్వితీయ శ్రేణి నాయకులైతే మరింత చొరవ తీసుకుని ఇక ఎలక్షన్స్ వన్ ఇయర్ మాత్రమే ఉన్నాయి, ఇక నుంచి మీరు జనంలో ఉండాలని, పార్టీ క్యాడర్‌ను ఎక్కువగా కలుసుకోవాలని సీఎం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలియవచ్చి ంది. మరికొందరైతే దివంగత నేత వైఎస్ఆర్ తరహాలో రచ్చబండ లాంటి కార్యక్రమాన్ని ఏదో ఒక పేరుతో చేపడితే బాగుంటుందని సూచనలు చేసినట్లు తెలిసింది. కొందరైతే మధ్యలో నిలిచిపోయిన హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చొరవ చూపాలని కూడా విన్నవించినట్లు తెలిసింది. రాబోయే ఎన్నికల్లో స్థానికేతరులకు టికెట్లు ఇవ్వకుండా స్థానికులకే టికెట్లు ఇవ్వాలని కొందరు విన్నవించుకున్నట్లు సమాచారం. నార్పల సభలో పార్టీ నాయకులను కలుసుకునేందుకు రెండు గంటల సేపు వెచ్చించినట్లే ప్రతి నియోజకవర్గంలోని కింది స్థాయి ముఖ్య నాయకులు క్రియాశీలక కార్యకర్తలను రాబోయే రోజుల్లో కలుసుకుని వారితో ఆప్యాయంగా మాట్లాడితే వైసీపీ క్యాడర్‌కు గ్రామీణ స్థాయిలో కూడా మరింత జోష్ పెరుగుతుందని సీఎం జగన్‌కు నార్పల పర్యటనలో పార్టీ ముఖ్యులు, శ్రేయోభిలాషులు సూచించినట్లు తెలియవచ్చింది.

నార్పల పర్యటన ద్వారా రాబోయే రోజుల్లో సీఎం జగన్ జిల్లాలో నియోజకవర్గాల పర్యటనలు ఎక్కువ చేసే అవకాశం కనిపిస్తోందని, పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులతోపాటు, పార్టీ క్యాడర్‌ను కూడా కలుసుకుని వారి సమస్యలను పరిష్కరించేందుకు వైఎస్ జగన్ ముందుకు వేసే అవకాశం కనిపిస్తోందని, పార్టీ ముఖ్యులు చెబుతున్నారు. ఏది ఏమైనా సీఎం నార్పల పర్యటనతో వైసీపీ క్యాడర్‌లోనూ, పార్టీ నాయకుల్లోనూ జోష్ కనిపిస్తోంది. వారిలో నిరుత్సాహం తగ్గుముఖం పట్టినట్లు కనిపిస్తోందని చెప్పవచ్చు.

# వైకల్యంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం

**- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి - ఇకపై ప్రతి ఆరు నెలలకోసారి కమటీ సమావేశాలు నిర్వహిస్తామన్న జిల్లా కలెక్టర్**




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి , హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వైకల్యంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి నిర్వహించారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. కమిటీ ఎక్స్ అఫిషియో సభ్యులకు చట్టం మరియు కమిటీ బాధ్యతలు వివరించారు. దివ్యాంగులకు సైతం మిగిలిన వారిలాగే అవకాశాలు కల్పించడమే కమిటీ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వికలాంగుల హక్కుల నిబంధనలు, 2023పై అధికారులు అవగాహన కలిగి వుండాలన్నారు. ఇకపై ప్రతి ఆరు నెలలకోసారి కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. వీలైనంత త్వరగా కమిటీలో నామినేటెడ్ సభ్యులను ఎంపిక చేయాలని విభిన్న ప్రతిభావంతులు సంక్షేమశాఖ ఏడి రసూల్‌ను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోను విభిన్న ప్రతిభావంతుల రాకపోకలకు సౌకర్యవంతంగా వుండేలా ర్యాంపులు ఏర్పాటు చేయించాలని పంచాయతీరాజ్ ఎస్ఇని ఆదేశించారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ఒక గెజిటెట్ అధికారిని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో నియమించాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల ఖాళీలను నింపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ల ద్వారా వికలాంగుల కోసం ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. శిక్షణా తరగతులపై పెద్దఎత్తున ప్రచారం కలి ్పంచాలన్నారు. పారాలింపిక్స్ వంటి క్రీడల పోటీల్లో జిల్లా వాసులు ప్రాతినిథ్యం గణనీయంగా పెరగాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్‌పి శ్రీనివాసులు, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, ఎల్‌డిఎం నాగరాజరెడ్డి, జెడ్‌పిసిఇఒ భాస్కర్‌రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిపిఒ ప్రభాకర్‌రావు, మెప్మా పిడి విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఎస్ఇ భాగ్యరాజ్, ఆర్అండ్‌బి ఎస్ఇ ఓబుళరెడ్డి, డిసిహెచ్ఎస్ కృష్ణవేణి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, ఆర్యోశ్రీ కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో మరోమారు టీడీపీ జెండా ఎగురవేద్దాం..!

- బూత్‌స్థాయిలో ఓటర్ల జాబితాపై పూర్తీ అవగాహన కలిగి ఉండాలి
- గట్టిగా శ్రమించి తెలుగుదేశం పార్టీని మళ్లీ అధికారంలోకి తెచ్చుకుందాం
- బూత్ కన్వీనర్లకు శిక్షణా తరగతుల్లో ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్




శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ , హాజరైన బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు పార్టీ మండల, సీనియర్ నాయకులు

**ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో మరోమారు తెలుగుదేశం పార్టీ జండా ఎగురవేయడానికి ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పనిచేయాలని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో గురువారం ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు నిర్వహించగా పార్టీ అనంతపురం బీసీసెల్ అధ్యక్షులు నరసింహులు, ఐ టీడీపీ శిక్షకుడు మోహన్‌రావు, ఓటర్ల జాబితా తనిఖీ శిక్షకుడు మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకు చెందిన ఓటర్లను ఇష్టారాజ్యంగా తొలగింపులు జరుగుతున్నాయని ఓటర్ల జాబితాపై గట్టి నిఘా కలిగి ఉండాలని సూచించారు. బూత్‌స్థాయిలో 2019 ఎన్నికల్లో ఉన్న ఓటర్లు ప్రస్తుతం ఉన్న ఓటర్ల సంఖ్యను బేరీజు వేసుకొని తొలగించబడిన ఓటర్లు ఎవరు, వారిని తొలగించడానికి అధికారులు చూపుతున్న కారణాలు సరైనవా లేదా అన్న విషయాలను పూర్తీ తెలుసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకు మంచి ఫలితాలు వచ్చాయని 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు నాయకత్వంలో పార్టీను మళ్లీ అధికారంలోకి తెచ్చుకోవడానికి ప్రతిఒక రూ కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను, ప్రశ ్నించే గొంతుల అణచివేత ధోరణిను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# మహనీయుల జయంతి వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం గొప్పసాంప్రదాయం

**- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు - కలెక్టరేట్‌లో ఘనంగా భరీరథ జయంతి వేడుకలు**



భగీరథ మహర్షి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:**

సంఘసంస్కర్తలు, మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్పసాంప్రదాయంగా నిలుస్తుందని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నా రు. గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతిని కలెక్టర్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, డిఆర్ఓ కొండయ్య, మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, సగర కార్పొరేషన్ డైరెక్టర్‌నరసింహులు, జిల్లా వెనుకబడిన తరగుతుల సంక్షేమ శాఖ అధికారి నిర్మలజ్యోతి, తదితరులు మహర్షిభగీరథ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కఠోరమైన దీక్షతో దివి నుండి భువికి గంగను తీసుకువచ్చిన భగీరథ మహర్షి జయంతిని ప్రభుత్వ అధికారికంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. ఎవరైనా కష్టపడి అనుకున్నది సాధిస్తే వారి ప్రయత్నాన్ని భగీరథ ప్రయత్నంగా పోల్చడం జరగుతుందన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, భావితరాలు కూడా భగీరథ మహర్షి గురించి తెలుసుకోవాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టారన్నారు. భగీరథుడు ఒక్క సగర ప్రజలకే కాదు యావత్ ప్రజానికానికి పూజనీయుడని, అటువంటి వమనీయుడిని నేడు స్మరించుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం చేపట్టినందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారులు నాగేంద్ర రాజు, గంగాద్రి, లలితమ్మ, ఓబులేసు, డైట్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 27-04-2023 PM 11:00 Page 1



## టిడిపి నేత కుటుంబాన్ని పరామర్శించిన ఉమా మహేశ్వరనాయుడు


నివాలులు అర్పిస్తున్న ఉమా మహేశ్వరనాయుడు

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** మండలంలోని మల్లిపల్లి గ్రామ తేదేపా కార్యకర్త నాగభూషణ తల్లి తిమ్మక్క మృతి చెందడంతో ఆమె భౌతిక కాయానికి కళ్యాణ దుర్గం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయంగా 5వేలు అందజేశారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

పరామర్శించిన వారిలో క్లస్టర్ ఇన్‌చార్జ్ తలారి సత్యప్ప, రూరల్ మండల కార్యదర్శి మల్లికార్జున, కామక్కపల్లి నాగరాజు, వర్లి రాజు, రామ్మూర్తి, బసవరాజు, నాగరాజు, ప్రసాద్, కన్నా, నాగభూషణ, ధనుంజయ, శ్రీనివాసులు, మల్లేష్, చిన్న రామన్న, కోళ్ల వీరన్న, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి పరామర్శ


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామం తేదేపా కార్యకర్త బోయ ఊట్టెంకి ఈశ్వరప్ప అనారోగ్యంతో మృతి చెందడంతో అతని పార్థివ దేహానికి కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. టిడిపి అన్నివిధాలుగా ఎల్లవేళలా అండగాఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిస్కారం కాని సర్వసభ్య సమావేశం

**శెట్టూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లక్ష్మిదేవి అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని అన్ని శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు.


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి లక్ష్మిదేవి

గత సమావేశంలో విద్యుత్ సమస్య పరిష్కరించాలని గతంలో సర్పంచులు, ఎంపిటిసిలు సభ దృష్టికి తీసుకొచ్చారు. కానీ అధికారులు తీరు మారలేదని ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. బొచ్చుపల్లి ఐదుకల్లు యాటకల్లు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటికి త్వరగా సమస్య పరిష్కారమార్గం చూపించాలనికోరారు. రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు ప్రజలందరికీ అందేవిధంగా చూడాలని అధికారికి తెలిపారు. అన్నిశాఖల అభివృద్ధి సమస్యలపై చర్చించడం జరిగింది. శాఖల వారిగా ఉన్న సమస్యలను పరిస్కరించాలని ఎంపిపి అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యలపై ప్రతి ఒక మండల స్థాయి అధికారులు సరైన సమయంలో స్పందించి సకాలంలో పనులు పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఓ గంగావతి, తహాశీల్దారు ఫణికుమార్, ఎస్సై యువరాజ్, వైఎస్ఆర్‌సిపి మాజీ మండల కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి చెవుల కిష్టప్ప, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డువేశారు మట్టివేయడం, తీయడం మరిచారు


సీసిరోడ్డుకు ఇరువైపుల మట్టివేయని దృశ్యం

**బ్రహ్మసముద్రం ఏప్రిల్ 27 ప్రభాతవార్త, :** మండలంలోని పడమటి కోడిపల్లి గ్రామంలో సీసి రోడ్డువేసిన అధికారులు సీసి రోడ్డుపై వేసిన మట్టిని తీయకుండా సీసిరోడ్డుకు ఇరువైపుల మట్టివేయకుండా వదిలేశారని గ్రామస్తులు షోషల్‌మీడియాలో పోస్టులుపెట్టి అధికారుల పనితీరును గుర్తుచేశారు. ఇప్పటికైనా అధికారులు పట్టికచుకోవాలని లేదంటే వాహన దారులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. దీనిపై అధికారులు వివరణ కోరగా బిల్లులు చేయలేదు మట్టిని వేసిన తరువాత బిల్లులు చేస్తామని తెలిపారు

## ఉపాది కూలీలకు దినసరికూలి 272 పడేలా చేయండి-ఎంపిడీఓ

**బ్రహ్మసముద్రం ఏప్రిల్ 27 ప్రభాతవార్త, :** ఉపాది కూలీలకు దినసరికూలి 272 పడేలా చేయాలని ఎంపిడీఓ వెంకట్ నాయుడు అన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాదిహామి సిబ్బందితో రివ్యూ మీటింట్ ఏర్పాటుచేసిన ఎంపిడీఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూలీల శాతం పెంచడంతోపాటు దినసరికూలి పడేలా కూలీలకు పనులు కల్పించి అవగాహన కల్పించాలని అన్నారు. కూలీలకు అవగాహనద్వారా రోజుకు 272 రుపాయలు పడేలా చేయడంతోపాటు గుర్తించిన పనులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని అన్నారు. అనంతరం ఏపిఓ అప్పస్వామి మాట్లాడుతూ కొందరు పదేపదే చెప్పినా పనులు చేయంలో అలసత్వం వహిస్తున్నారని అలాంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా పనులను పూర్తిచేయాలని అన్నారు.

## బాలాజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరం


ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ వీరభద్రప్ప

**హిందూపురం టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీబాలాజీ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని సూగూరు ప్రాంతంలో 7వరోజు గురువారం సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ప్రిన్సిపాల్ వీరభద్రప్ప హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యతో పాటు సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాలుపంచుకోవాలని, ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, వైస్‌ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు చంద్రశేఖర్, భాస్కర్, నాగేంద్ర, బాలకృష్ణ, రామకృష్ణ, పాల్గొన్నారు.

## చైర్‌పర్సన్ చాంబర్ ఎదుట బైటాయింపు

### -స్టేషన్‌కు తరలించిన పోలీసులు


నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి, టిడిపి కౌన్సిలర్లు, కాలనీవాసులు

**హిందూపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** పట్టణంలోని 11వవార్డులో అనంతపద్మనాభ లేఅవుట్, మరికొన్ని లేఅవుట్లలో రోడ్ల వెడల్పు చేయాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా కాలనీవాసులు, మద్దతుగా బిజెపి కౌన్సిలర్లు, నాయకులు గురువారం ఆందోళనకు దిగారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బిజెపి కౌన్సిలర్ మంజుల, ఆ పార్టీ నాయకుడు రమేష్‌రెడ్డి, ప్రజాపోరు కన్వీనర్ చలపతి, టిడిపి కౌన్సిలర్ రమేష్, తదితరులు మున్సిపల్ కార్యాలయానికి కాలనీవాసులతో కలిసి వచ్చారు.


పోలీసులు అరెస్ట్ చేస్తున్న దృశ్యం

అహుడా నిర్ణయం మేరకు తమ కాలనీల్లో వున్న రోడ్లను 80, 40 అడుగులు చేయాలనుకోవడం సరికాదని దీనివల్ల తమ ఇళ్ల స్థలాలను కోల్పోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్‌కు ఈ మేరకు వినతిపత్రం అందచేశారు. కాగా అదే సమయంలో మేడపైన తన చాంబర్‌లో వున్న చైర్‌పర్సన్ ఇంద్రజ వద్దకు కొందరు వెళ్లి వినతిపత్రం అందచేశారు. అయితే ఆందోళన చేస్తున్న కిందివైపుకు చైర్‌పర్సన్ వచ్చి మాట్లాడి వినతిపత్రం తీసుకోవాలని బిజెపి, టిడిపి నాయకులు పట్టుబట్టారు. దాదాపు 3 గంటల పాటు తతంగం నడిచింది. సమస్య కంటే ఆందోళన చేస్తున్న నాయకులు వర్సెస్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌ల మధ్య ఇగోకు దారి తీసింది. ఎంతసేపటికి వారు నిరసన విరమించకపోవడంతో బలవంతంగా సిఐ ఈరన్న ఆధ్వర్యంలో ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు నిరసనకారులను తరలించారు.

**చైర్‌పర్సన్ వివరణ :** మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజను వివరణ కోరగా కాలనీకి చెందిన వారు తన వద్దకు వచ్చి వినతిపత్రం ఇచ్చారని చెప్పారు. తాను అహుడా అధికారులతో కూడా మాట్లాడనని అంతేకాకుండా కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని చేర్చి అనుకూలంగా తీర్మానం చేస్తామని కూడా వారికి హామి ఇచ్చానని చెప్పారు. సమస్య పరిష్కారానికి తాను వెంటనే స్పందించినా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం వారు ఆందోళనకు దిగారని ఆమె ఆరోపించారు.

## కర్నాటక ప్రచారంలో పురం నాయకులు


ప్రచారం చేస్తున్న బాలాజీమనోహర్

**హిందూపురం టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** కర్నాటక రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో హిందూపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటి కే బెంగుళూరు, ఇతర నియోజకవర్గాల్లో ప్రచారంచేసిన హిందూపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత బాలాజీమనోహర్, తదితరులు గురువారం గౌరిబిదనూరు వెళ్లారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని వారువిస్తృతంగా పలుచోట్ల ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు.

## దుద్దేకుంటలో గడపగడప కార్యక్రమం


నవరత్న పథకాలను వివరిస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి, నాయకులు

**బెలుగుప్ప, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** మండల పరిధిలో దుద్దేకుంట గ్రామంలో గురువారం రోజు గడపగడప కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. విశ్వేశ్వర్‌రెడ్డికి గ్రామ ప్రజలు, మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. విశ్వేశ్వర్‌రెడ్డి ఆ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేసిన నవరత్నాల పథకాలను వారికి అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు. 26వ తేదిన నార్పల మండలంలో ముఖ్యమంత్రిని ప్రజలందరూ ఎంతో ఆదరించారని, అందుకు గాను ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. శింగనమల నియోజకవర్గానికి వేల కోట్లలో నిధులు మంజూరు చేశారని, ఉరవకొండ నియోజకవర్గానికి కూడా జీడిపల్లి గ్రామానికి ముంపు ప్రాంతానికి సంబంధించిన గ్రామాలకు 82 కోట్లు మంజూరయ్యాయని, ఆ నిధులను త్వరలోనే ప్రజలకు, రైతులకు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, సర్పంచు రత్నమ్మ, జడ్పిటిసి మమత త్రిలోక్‌నాథ్‌రెడ్డి, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ రామాంజినేయులు, కరుణాకర్, శివలింగ, మాజీ సర్పంచు ఎరిస్వామి, రమణేపల్లి సర్పంచు రమేష్, కాలవ పల్లి సర్పంచు పెద్దన్న, అనిమిరెడ్డిపల్లి సర్పంచు ఎరిస్వామి, గంగవరం సర్పంచు మామిళ్ల రోజా, ఎంపిటిసి ప్రసాద్, మండల అధికారులు తహశీల్దారు ఈశ్వరయ్యశెట్టి, ఎంపిడిఓ యాదవేంద్ర, వ్యవసాయ అధికారి పృత్యుసాగర్, అధిక సంఖ్యలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి జయంతి


వాసవి మాతను ఊరేగంపు నిర్వహిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఆర్యవైశ్యులు ఘనంగా వాసవి మాత జయంతిని కన్యకా పరమేశ్వర దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపూజ, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం సాయంత్రం వాసవి మాతను పుర వీధుల గుండా ఊరేగించారు. అందులో భాగంగా ఆర్యవైశ్యులు వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం, చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి ఊయల కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన పంచాయితీలకు పురస్కారాలు అందించిన ఎంపీపీ


పురస్కారాలు అందిస్తూన్న దృశ్యం

**రాయదుర్గం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో సుస్థిరాభివృద్ధి లక్షాలను చేరుకున్న పంచాయితీలకు రాయదుర్గం ఎంపీపీ విద్యావతి చేతుల మీదుగా పంచాయితులకు పురస్కారాలు ప్రధానం చేశారు. మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు శాకల వారిగా ప్రగతిని తేలియాజేశారు. సుస్థిరాభివృద్ధి లక్షాలను చేరుకోని ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను మండల స్థాయిలో ప్రథమ, ద్వితియ, తృతియ పంచాయితి పురస్కారాలు 2021-2022 సంవత్సరమునకు ఎంపీపీ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ఉపాధ్యక్షులు శాంతిబాయి, ఎంపిటిసి సభ్యులు, వివిద శాఖల అధికారులు, గ్రామ ప ంచాయితి కార్యదర్శులు పాల్గోన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన బండి క్రిష్టప్ప


విరాళం అందిస్తున్న బండి క్రిష్టప్ప

**రాయదుర్గం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు, పట్టణం లోని లక్ష్మి బజార్లో వెలసిన శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి పదివేల రూపాయలు ఆలయ కమీటి అధ్యక్షులు గిల్లి రామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా రామరాజు నాయకులు బండి క్రిష్టప్పకు ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా పేరు తెచ్చుకుంటు తోచినంత విరాళం అందిస్తూ అలయ సామాజిక వర్గాల వారి నుండి దీవేనలు అందు ఉంటూ దాతగా ఖ్యాతి గడిస్తూన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గురు, మాల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పెంచిన ధరలు పేదలపై భారం


ప్రచారం చేస్తున్న సీపిఐ నాయకులు నాగార్జున బృందం

**డి.హిరేహాళ్ ఏప్రిల్ 27 ప్రభాత వార్త :** కేంద్ర ప్రభుత్వం పెంచిన అన్ని రకాల ధరలతో పేదల జీవన విధానం అస్తవ్యస్తంగా మారిందని సీపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున ప్రధాన మంత్రి నరేంద్రమోది పాలనపై ధ్వజమెత్తారు. గురువారం డి.హిరేహాళ్ మండలంలో ఆయన తమ నాయకులతో కలసి కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్, డీజిల్, పెట్రోలు, నిత్యావసర సరకుల ధరలతో అన్ని వార్గల ప్రజలు సతమతమవుతున్నారని ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు ప్రజల నడ్డి విరుస్తోందని ఆయన ప్రచారంలో దుయ్యబట్టారు. విద్యుత్తు చార్జీలు అమాంతంగా పెంచిందని మధ్యతరగి ప్రజలపై భారం వేస్తున్న అధికార బీజేపీ ప్రభుత్వ విద్య, వైద్యం పేదలకు అందనంత భారంమోపి కార్పోరేట్ వ్యాపారంగా మార్చేశరని ఆయన విమర్శించారు. గ్రామీణ పేదలకు జోవనోపాధికి ఆదారమైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం సైతం మోదీ ప్రభుత్వం పలు నిబంధనల పేరుతో అటకెక్కించి పేద కూలీల కడుపు కొడుతోందని వాపోయారు. తొమ్మిదేళ్ళ నరేంద్రమోదీ బీజేపీ పాలన వైఫల్యాలకు నిదర్శనమని ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విదానాలు అవలంభిస్తున్న ఈ బీజేపీ మోదీ ప్రభుత్వంకు పాలించే అర్హత లేదని వెంటనే గద్దె దిగిపోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐనాయకులు అయిషా, పార్వతి, సుజాత, నరసింహులు, హనుమంతు, తిప్పేస్వామి, గురుస్వామి, నాగరాజు, శాంతరాజు, నాగిరెడ్డి, హనుమంతు, శ్రీధర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## కెజీబీవీ విద్యార్థులు 85 శాతం ఉత్తీర్ణత


ఇంటర్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన పూజాబాయి 911, గౌతమి 903, మేఘన 898

**డి.హిరేహాళ్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** కార్పొరేట్ పాఠశాలలకు తాము తీసిపోవంని కెజీబీవీ విద్యార్థినిలు ఇంటర్ మొదటి రెండువ సంవత్సరంలో తమ సత్తాచాటి 85 శాతం పాసయ్యారు. వివరాల్లోకి వెళ్తే డి.హిరేహాళ్ మండలం కెజీబీవీ పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరంలో 33 మంది విద్యార్థినిలు ఉండగా 28 మంది విద్యా ర్థినిలు పాసుకాగా 5 మంది విర్యార్థినిలు ఫేలయ్యారు. ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థినిలు పూజా బాయి 911 మార్కు లు, గౌతమి 903 మార్కులు, మేఘన 898 మార్కులతో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.


ఇంటర్ మొదటి సంవత్సరం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన శ్రావని 455, వర్షిత 443, దీపిక 442

ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థినిలు శ్రావని 455 మార్కులు, వర్షిత 443 మార్కులు, దీపిక 442 మార్కులు సాదించి మొదటి శ్రేణిలో నిలిచారని ఆ పాఠశాల ఎస్ఓ కమలమ్మ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ సైన్స్, ఆర్ట్స్ విద్యార్థులు 56 మందికి గాను 26 మంది, ఇంటర్ మొదటి సంవత్సరం 42 మంది విద్యార్థులకుగాను 8 మంది విద్యార్థులు పాస్ అయినినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్ తెలిపారు.

## శోత్రియం భూ పత్రాలను పరిశీలన

**పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని ఓడిసిమండలం తంగేడుకుంట గ్రామానికి చెందిన రైతువారీ శోత్రియం భూముల ఒరిజినల్‌పత్రాలను జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు పరిశీలన ప్రక్రియ చేపట్టారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో 36 మంది దరఖాస్తు దారుల పత్రాల పరిశీలన అనంతరం రైతువారి పట్టా మంజూరు చర్యలు చేపట్టడం జరుగుతందన్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ, ఒరిజినల్ పత్రాలు లేనివారు సర్టిఫైడ్ నకలును సబ్‌రిజిస్టర్ వారి కార్యాలయం నండుడి పొంది సమర్పించాల్సి ఉంటుందన్నారు. అర్హులైన వారికి రైతువారి పట్టాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఓడిసి తహశీల్దార్ శ్రీధర్, కలెక్టరేట్ డిప్యూటీ తహశీల్దార్ నాగార్జున రెడ్డి, సంబంధిత విఆర్ఓలు పాల్గొన్నారు.

## నేడు డైట్ కళాశాలలో స్టెప్ ప్రొగ్రాం

**కొత్తచెరువు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నం డైట్ కళాశాలలో శుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు స్టేడెంట్స్ టీచర్స్ ఎడ్యుకేటర్స్ పేరెంట్స్ (ఎస్‌టిఇపి) ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, ప్రముఖ సైకాలజిస్ట్ వ్యక్తిత్వ వికాసనిపునుడు డాక్టర్ ప్రత్యేష, సుబ్బారావుల నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఏకాగ్రత, రీ ప్రోగ్రామింగ్ ఆఫ్ మైండ్ మంచి వక్తగా ఏలా ఎదగాలి అనే అంశాలపై అద్భుత ప్రసంగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యావేత్తలు తదితరులు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 20 బండ్ల గడ్డివాము దగ్ధం

**కొత్తచెరువు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొత్తచెరువుకు చెందిన కెంపుల లక్ష్మి తమ పశువుల మేత కోసం సమకూర్చుకున్న 20 బండ్ల వరిగడ్డి వాము గురువారం మధ్యాహ్నం పూర్తిగా దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది.


దగ్ధమైన గడ్డివాము దృశ్యం

వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు వాముకు నిప్పు పెట్టడంతో వరిగడ్డి పూర్తిగా మండల్లో కాలిపోయినట్లు తెలుస్తున్నది. మంటలు చెలరేగగానే స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ వచ్చేలోపే గడ్డి పూర్తిగా దగ్ధమైనట్లు తెలియజేశారు. దీంతో దాదాపు 20 బండ్ల వరిగడ్డి దాదాపు 70 వేలు విలువ చేసే గడ్డి దగ్ధమైనట్లు బాధితులుతెలియజేస్తున్నారు. పశువుల మేత కొరకు సమకూర్చుకున్న వరిగడ్డి దగ్ధం కావడంతో బాధితులు కన్నీటి పర్యాంతమయ్యారు.

## రీ సర్వే పనులను సకాలంలో పూర్తి చేయండి

### -జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:**


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లాలో రీ సర్వే పనులన్ని సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం సిసిఎల్ఎ కార్యాలయం నుండి రీ సర్వే పురోగతిపై అన్నిజిల్లాల కలెక్టర్‌లు, జెసిలతో సిసిఎల్ఎ చీఫ్ సెక్రెటరీ జి.సాయిప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, రోవర్ల ద్వారా హద్దులు నాటే లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రౌండ్‌టు థింట్, వ్యాలిడేషన్, మ్యూటేషన్, డ్రోన్ ఫ్లయింగ్ తదితర ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంటరుణాలు రెన్యువల్ చేసుకోండి

**కొత్తచెరువు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తలమర్ల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో వివిధ రకాల పంట రుణాలు తీసుకున్న రైతులు రెన్యువల్ ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని బ్యాంక్ మేనేజర్ కీర్తి అలోక్ ఓ ప్రకటనలో తెలిపారు. కావున పంట రుణాలు కలిగిన రైతులు గత యేడాది రెన్యువల్ చేసిన తేదికి రెండు రోజుల ముందుగా బ్యాంకుకు రావాలన్నారు. సంబంధిత రైతులు నూతనంగా తీసుకున్న 1బి, బ్యాంకు ఖాతా, భూమి పట్టాదారుపాసుపుస్తకం నకలు ప్రతులను తీసుకువచ్చి రెన్యువల్ చేయించుకోవాలన్నారు. నూతనంగా పంట రుణాలు పొందురైతులు పట్టాదారు పాసుపుస్తకం ఒరిజినల్1బి, ఆధార్‌కార్డుతో పాటు జామీను వేయు వ్యక్తితో బ్యాంకుకు రావాలని కోరారు.

## సోషల్ ఆడిట్‌పై టీచర్లకు శిక్షణ


ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొత్తచెరువులోని ఎంపిడిఓ కార్యాలయం నందు గురువారం ఎస్‌జిటి టీచర్లకు సోషల్ ఆడిట్‌పై ఎంఇఓ వెంకటరమణ నాయక్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, పాఠశాలలో మౌళిక వసతులైన టాయిలెట్స్, స్కూల్ ప్రహరీగోడలు, మంచినీటి వసతి, విద్యార్థుల హాజరు, నాడు-నేడు పనులు తదితర వివరాలను అన్‌లైన్ ద్వారా ప్రభుత్వ ఒక నూతన యాప్ రూపొందించిందని, స్కూల్ పెర్ఫార్మెన్స్ ఎవల్యూషన్ టూల్ యాప్ రూపొందించిందన్నారు. ఆ యాప్‌లో ప్రతి ఒక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్కూల్‌కు సంబంధించిన వివరాలను ఆయాప్‌లో నమోదు చేసుకునే విధానంపై ఆర్.పి.రమేష్ ప్రాజెక్టర్ ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

## జూనియర్ ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన చంద్రశేఖర్


చంద్రశేఖర్ 444

**పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** పుట్టపర్తి మండలం కప్పలబండ గ్రామానికి చెందిన తలారి చంద్రశేఖర్ జూనియర్ ఇంటర్‌లో 444 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. అనంతపురం ఎస్ఆర్ జూనియర్ కళాశాల నందు ఎంపిసి చదువుతున్న ఆ విద్యార్థి బుధవారం సాయంత్రం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాల యందు 470 మార్కులకుగాను 444 మార్కులు సాధించి తన ప్రతిభ చాటుకున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన తలారి నరసప్ప, శాంతమ్మల కుమారుడైన ఈ విద్యార్థి మంచి ప్రతిభ కనబరచడం పట్ల పలువురు ప్రశంసించారు. తండ్రి డ్రైవర్‌గాను, తల్లి పాడి పశువులను మేపుకొని వచ్చిన ఆదాయంతో కుమారుడిని చదివిస్తున్నారు. గతంలో ఈ విద్యార్థి 10వ తరగతిలో సైతం 600 మార్కులకుగాను 554 మార్కులతో ఉత్తీర్ణుడై తన ప్రతిభను చాటాడు. తమకు విద్య అబ్బుకున్న తమ కుమారుడు పట్టుదలతో చదివి మార్కులు సాధిస్తుండడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటర్ పరీక్షా ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ


యం.మేఘనశ్రీ ఆర్.శ్రావణి : జి.రాజేశ్వరి

**ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఉరవకొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. విద్యాలయంలో నూతనంగా ప్రారంభించిన మోదటి సంవత్సరం మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (ఫిమేల్) కోర్సులో యం.మేఘనశ్రీ 500 మార్కులకుగాను 449 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిందని ప్రిన్సిపాల్ యం.ధనలక్ష్మి గురువారం తెలిపారు. ఆర్.శ్రావణి 439 మార్కులతో ద్వితీయ స్థానంలోనూ, జి.రాజేశ్వరి 436 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. విద్యాలయం నుంచి 19 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 14 మంది ఉత్తీర్ణత సాధించగా 74శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. ఇందులో 10 మంది ఏ గ్రేడ్, నలుగురు బీ గ్రేడ్ సాధించారని వివరించిన ప్రిన్సిపాల్ విద్యార్థినులను అభినందించారు.

## పద్మశ్రీ డా॥ఖాధర్‌వలి సన్మాన కార్యక్రమంకు తరలిరండి

### -ప్రముఖులను ఆహ్వానించిన జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్

**ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** స్వతంత్ర శాస్త్రవేత్త, సిరి ధాన్యాల సృష్టికర్త పద్మశ్రీ డాక్టర్ ఖాధర్‌వలి సన్మాన కార్యక్రమం ఈనెల 28వ తేదీన శుక్రవారం జిల్లా కేంద్రం అనంతపురంలోని కమ్మ భవన్‌లో సాయంత్రం 5.30 గంటలకు ఆదరణ పాడిపంట వారి ఆధ్వర్యంలో జరుగుతుందని కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేయాలని జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ కోరారు. గురువారం ఆయన మండల తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్, సిబ్బంది, యుపీఎస్, రూరల్ సీఐలు వి.హరినాథ్, బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ఇతర అధికారులను కార్యక్రమానికి ఆహ్వానించారు. పద్మశ్రీ డా॥ఖాధర్‌వలి ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగుపై అవగాహన కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవు

**ఉరవకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని అందరూ ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ అన్నారు. మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపట్టిన ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం ప్రిన్సిపాల్ నేతృత్వంలో వాలంటీర్లు గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా, గ్రామ సచివాలయం తదితర ప్రాంతాల్లో చెత్తా చెదారం, వ్యర్థాలను తొలగించారు. ప్లాస్టిక్ వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రిపుల్ యియియి శాఖాధిపతి వై.సురేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.వెంకటేష్‌నాయక్, సాధారణ శాఖాధిపతి ఎన్.అలీహాప్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

04ATP27_04ATP27.qxd 27-04-2023 PM 11:12 Page 1



## గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయండి

### - తేదేపా ఆర్‌టిఎస్ ఇంటిగ్రేటెడ్ శిక్షణా - శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి

పెనుకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

.గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి అన్నారు. గురువారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బికె.పార్థసారధి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలకు చెందిన పార్టీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, పంచాయితీ వార్డు అధ్యక్షులకు ఆర్‌టిఎస్ ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలందరూ పార్టీ అభివృద్ధికి కష్టపడాలన్నారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. హౌస్ మేపింగ్, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, ఓటర్ వెరిఫికేషన్, సభ్యత్వ నమోదు, టెలిగ్రామ్ బాట్ ఇన్‌స్టాల్ వంటి పలు కార్యక్రమాలు అమలు చేయడంలో రాష్ట్రంలోనే పెనుకొండ నియోజకవర్గం నెంబర్ వన్‌గా ఉండాలన్నారు. అన్ని కార్యక్ర మాలను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఎస్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మనోహ ర్‌నాయుడు, ఐటిడిపి అధ్యక్షులు రామాంజినేయులు, ఆర్టిఇఎస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ నరేష్ యాదవ్, ట్రైనర్ వెంకటరమణ, రాప్తాడు కోఆర్డినేటర్ అప్పస్వామి, హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బికె.పార్థసారంధి



శిక్షణ కార్యక్రమానికి హాజరైన తేదేపా శ్రేణులు

## న్యాయం చేస్తాం

### - సిఎం కాన్వాయ్ ఆపి అర్జీ ఇచ్చిన వికలాంగురాలికి భరోసా కల్పించిన జిల్లా కలెక్టరేట్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నార్పల సభకు హాజరవుతున్న సమయంలో కాన్వాయ్ ఆపి తన సమస్యను విన్నవించుకున్న ఆదినారాయణమ్మ అనే మహిళకు న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి హామి ఇచ్చారు. యల్లనూరు మండలం దంతలపల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణమ్మ ఆమె భర్త రామశివకర్‌రెడ్డి గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిశారు. జిల్లా కలెక్టర్ 20 నిమిషాల పాటు ఓపిగ్గా వారి సమస్యను విన్నారు. నడవలేని స్థితిలో వున్న ఆదినారాయణమ్మకు మూడు చక్రాల మోటర్ వాహనాన్ని అందిస్తామన్నారు. క ంటి వెలుగు ద్వారా పరీక్షలు చేయించి అవసరమైతే ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామన్నారు. కడప జిల్లాలో నివసిస్తున్న కూతురికి ఇంటి నిర్మాణా నికి ప్రభుత్వ సహకారం అందించేలా చూస్తామ న్నారు. ఆరేళ్ల మనవడికి హా స్టల్ వసతి కల్పిస్తామన్నారు. మనవరాలి బిటెక్ చదువు సాఫీగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఆర్డీఒ మధుసూదన్, విభిన్న ప్రతిభావంతుల సంక్షే మశాఖ ఏడి రసూల్, తదితరులు పాల్గొన్నారు.



ఆదినారాయణమ్మతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

## ద్వితీయ శ్రేణి..ప్రమాద బాణి..!

### ః నాయకులకు,ప్రజలకు మధ్యన అడ్డుగోడలు..!- నాయకుల తీరుతో నలిగిపోతున్న కార్యకర్తలు

తాడిపత్రి, ఏప్రెల్ 27, ప్రభాతవార్తః ఒకప్పుడు ద్వితీయ శ్రేణి నాయకులంటే నియోజకవర్గ నాయకులకు-కార్యకర్తలకు, ప్రజలకు మధ్య వారధిగా పని చేసేవారు. తమ పార్టీని నమ్ముకున్న ప్రజలు, కార్యకర్తల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని పైస్థాయి నాయకుల దృష్టికి తీసుకొని పోయి బలమైన కేడర్ ఏర్పాటుకు కృషి చేసేవారు. తద్వారా తమ హోదాను కూడా అదే స్థాయిలో పెంచుకొనేవారు. ప్రస్తుతం ఇలాంటి నాయకులు అధికార, ప్రతిపక్ష పార్టీల్లో బూతద్దం వేసి వెతికినా కనిపించడంలేదని అటు కార్యకర్తలు, ఇటు ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రధానంగా యాడికి మండలంలోని ద్వితీయ శ్రేణి నాయకుల తీరును ఇరు పార్టీల్లోని కార్యకర్తలు ఏవగించుకుంటున్నారు. గత సాధారణ ఎన్నికల్లో ప్రత్యేకంగా జేసీ వర్గం, తెదేపా సాంప్రదాయ ఓటు బ్యాంకు కలిసినప్పటికీ యాడికి మండలంలో ఆ పార్టీకి మెజారిటీ రాకపోవడానికి ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుల తీరే ప్రధాన కారణమని చెప్పుకుంటున్నారు. అయినా ఇప్పటికీ వారి తీరు మారడం లేదని, తెదేపాను తమ సొంతం అనుకునే ఓ సామాజిక వర్గం నాయకుల తీరుతో ఇతర సామాజిక వర్గాలు దూరమవుతున్నాయని ఆ పార్టీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు అధికారంలో ఉన్నప్పుడు కాని, లేనప్పుడు కాని బీసీలకు ఆ పార్టీ మండల పగ్గాలు కట్టబెట్టింది లేదని పలువురు బీసీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొందరు రౌడీషీటర్లే ఆ పార్టీకి పెద్దదిక్కుగా మారడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ఃఅధికార పార్టీలోనూ అదే తంతు..!** యాడికి మండలంలో ప్రధానంగా ముగ్గురు నాయకుల చేతికి పగ్గాలు అప్పగించినప్పటికీ ఆ పార్టీ కేడర్‌కు సరైన దిశానిర్దేశం చేసే నాయకులే కరవయ్యారు. ఒక్కో నాయకునికి ఒక్కో ప్రాంతం పగ్గాలు అధినాయకుడు అప్పగించినప్పటికీ వారు తప్ప గ్రామస్థాయి నాయకులు గాని, క్రియాశీలక కార్యకర్తలు గాని ఎందులోనూ ఎదిగింది లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దాదాపు 12 గ్రామాల సమూహమైన ఓ ప్రాంతం పగ్గాలు చేతపట్టిన ఓ నాయకుడు పరోక్షంగా పార్టీ వినాశనానికి పాల్పడుతున్నాడని ఆ పార్టీ కార్యకర్తలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో గ్రామస్థాయి నాయకులను అణగదొక్కుతూ పార్టీ కేడర్‌లో నిరాశా నిస్పృహలు ఆవహించేలా చేస్తున్నాడనే విమర్శలు ఆయనపై వెల్లువెత్తుతున్నాయి. మరో నాయకుడు తననే నమ్ముకున్న కేడర్ క్రమంగా ఐసు ముక్కలా కరిగిపోతున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో పడిపోయాడనే చర్చలు ఇటీవల ఎక్కువగా వినిపిస్తు న్నాయి. మరో నాయకుడు అప్పుల ఊబిలో కూరుకుపోయాడని, ప్రత్యర్థి పార్టీ నాయకులు ఆర్థిక భరోసా ఇస్తామని ఆశచూపిస్తున్నారనే వాదనలు సర్వత్రా వినినిపస్తున్నాయి. మొత్తానికి నాయకుల ప్రాబల్యం కంటే పార్టీ ప్రాబల్యమే ఈ మండలంలో అధికార పార్టీకి పెద్ద దిక్కుగా మారింది. ఆయా పార్టీలకున్న సాంప్రదాయ ఓటర్లు, లబ్దిపొందిన జనమే పార్టీకి అండాదండా అయ్యారని ద్వితీయశ్రేణి నాయకులను నమ్ముకొని ఏ పార్టీ ముందుకు పోయి నా బోర్లా పడాల్సిందేనని మండల వ్యాప్త ప్రజలు చర్చించుకుం టున్నారు. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఇరు పార్టీలకు చెందిన గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తల్లో అసంతృప్తి తారా స్థాయికి చేరుకోవడం విశేషం.

## గ్రామీణ ప్రతిభకు మెరుగులు..జేసీడీఆర్ కళాశాలకు ప్రశంసలు..!

### ః వెనుకబడిన విద్యార్థులతోనూ మెరుగైన ఫలితాలు..! - గ్రామీణ విద్యాబో(సా)ధనలో మూడు దశాబ్దాలు పూర్తి..!

తాడిపత్రి, ఏప్రెల్ 27, ప్రభాతవార్తః సాధారణంగా పదో తరగతి, ఇం టర్‌లలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆకట్టుకునేలా రా యితీలు ఇస్తూ కొన్ని ప్రయివేటు జూనియర్, డిగ్రీ కళాశాలలు తమ కళాశాలల్లో చేర్చుకుంటాయి. అదీ కూడా పేరున్న ప్రయివేటు విద్యాలయాల నుంచి వచ్చే విద్యార్థులనే ఎక్కువగా చేర్చుకునేందుకు ఆసక్తి కనబరుస్తాయి. ఇలా ప్రతిభ ఉన్న విద్యార్థులతో పాటు ఆర్థిక పరిస్థితి బాగా ఉన్న విద్యార్థులు కూడా పట్టణాలకు, నగరాలకు వెళ్లిపోగా పేదరికంతో దూరం వెళ్లలేని విద్యార్థులకు, అరకొర ప్రతిభ ఉన్న విద్యార్థులకు పెద్ద దిక్కుగా మారాయి యాడికిలోని జేసీడీఆర్ జూనియర్ కళాశాల, ఎస్వీ డిగ్రీ కళాశాల. గ్రామీణ పేద విద్యార్థులకు విద్యాసేవలందిస్తూ మూడు దశాబ్దాలు పూర్తి చేసుకుంది ఇక్కడి జేసీడీఆర్ జూనియర్ కళాశాల.

**ఃగుత్తి-తాడిపత్రి మధ్యన ఏకైక జూనియర్ కళాశాల :** గుత్తి-తాడిపత్రి మధ్యన ఉన్న ఈ కళాశాల యాడికి, పెద్దవడుగూరు, తాడిపత్రి గ్రామీణ మండలాల విద్యార్థులకు పెద్ద దిక్కుగా మారింది. రాయలచెరువు-బుగ్గ రహదారి పక్కనే ఉండటం, పేదింటి విద్యార్థులు చెల్లించగలిగే స్థాయిలో ఫీజులు ఉండటంతో ఇప్పటి వరకు దాదాపు 6,500 మందికి పైగా విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసించి వివిధ ప్రభుత్వ,ప్రయివేటు ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. తమ కళాశాల తరపున ప్రవేశాలకై గ్రామాల్లోకి ప్రచారానికి వెళితే అప్పటికే దాదాపు 60 శాతం మంది విద్యార్థులు విజయవాడ, హైదరాబాద్, తిరుపతి, అనంతపురం వంటి నగరాల్లో చేర్పించామని తల్లిదండ్రులు చెబుతుంటారని, అయినా నిరాశపడక కొద్ది పాటి ప్రతిభ ఉన్న విద్యార్థులు, నామమాత్రపు ఫీజులు చెల్లించే విద్యా ర్థులనే చేర్చుకుంటూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని చెబుతున్నారు ఆ కళశాల ప్రిన్సి పాల్ హరినాథరెడ్డి.

**ఃఈ ఏడాది కూడా మెరుగైన ఫలితాలు..! :** ఇటీవల విడుదలైన ద్వితీయ ఇంటర్ ఫలితాలలో యాడికికి చెందిన షాషావలి అనే విద్యార్థి ఆంగ్ల మాధ్యమం ఎంపీసీ విభాగంలో 954 మార్కులు సాధించి కార్పోరేట్ విద్యార్థులకు ధీటుగా రాణించాడు. ఇదే విభాగంలో పవిత్ర అనే విద్యార్థిని కూడా 945 మార్కులు సాధించి మా కృషికి చక్కని గుర్తింపును తెచ్చిపె ట్టారని జేసీడీఆర్ కళశాల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తోంది. జువేరి యా ద్వితీయ సంవత్సరం సీఈసీ ఆంగ్లమాధ్యమంలో 937 మార్కులు, జుబేరియా తబ్సుమ్ సీఈసీ ఆంగ్లమాధ్యమంలో 923 మార్కులు సాధించి గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహిస్తే ఎందులోనూ తీసిపోరని నిరూపించారని ప్రిన్సి పాల్ హరినాథరెడ్డి తెలిపారు.



విజేతలతో జేసీడీఆర్ కళాశాల అధ్యాపక బృందం



విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ హరినాథరెడ్డి

## ముఖ్యమంత్రితో నేతల బేటి

అనంతపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం అనంత పురంజిల్లా పర్యటనలో పలువురు నాయకులు సీఎంతో కలుసుకు న్నారు. కొందరు నార్పల బహిరంగ సభ వద్ద కొందరు పుట్టపర్తి ఎయిర్‌పోర్టులోనూ సీఎం కలుసుకుని ఆనందానికి గురయ్యారు. నార్పల మండల వైసీపీ సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి, నార్పల్లో కుటుంబ సమేతంగా సీఎం జగన్‌ను కలుసుకుని పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సి న చర్యలను దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అదే విధంగా పుట్టపర్తిలో విమానాశ్ర మంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని అనంతపురం వైసీపీ నాయకులు బి.ఎర్రి స్వా మిరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దివంగత నేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డితోపాటు కుటుంబానికి ఉన్న అనుబం ధాన్ని ఎర్రిస్వామిరెడ్డి గుర్తు చేసినట్లు తెలియవచ్చింది. నార్పలలో బుక్కరాయసముద్రం వైసీపీ నాయకుడు గవ్వల శ్రీకాంత్‌రెడ్డి, శ్రీశైలం దేవస్థానం పాలకవర్గం డైరెక్టర్ మధుసూధన్‌రెడ్డి కూడా సీఎంను కలిసన వారిలో ఉన్నారు.





ముఖ్యమంత్రితో మాట్లాడుతున్న నాయకులు

## జోజోడే కుమార్ రాజకీయకంగా ఉన్నత పదవులను అధిరోహించాలి

### - ఘనంగా వైసీపీ నాయకుడు జోజోడే కుమార్ జన్మదినోత్సవ వేడుకలు

పామిడి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

వైసీపీ నాయకుడు జోజోడే కుమార్ రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలని జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి భర్త ఆపార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి ఆకాక్షించారు. పామిడి గ్రామపంచాయతీ 6, 11, 12వ వార్డులకు సంబంధించి వైసీపీ ఇన్‌చార్జ్ జోజోడే కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి భర్త ఆపార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి గురువారం రాత్రి ఆయన ఇంటికి చేరుకుని ఘనంగా సన్మానించిన అనంతరం జన్మదినోత్సవ కేక్‌ను కట్‌చేసి మిత్రబృందంతో కలిసి సంబరాలను జరుపుకున్నారు. ఈసం దర్భంగా లావనూరు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ జోజోడే కుమార్ ప్రజా సంక్షేమం, పట్టణాభివృద్ధి, పార్టీ నిర్మాణానికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తక్షణం స్పంది స్తూ వారికి అండగా ఉంటున్న జోజోడే కుమార్ రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షి స్తూ ఆయనకు దేవుడు ఆయు రారోగ్యాలను ప్రసాదిం చాల ని మన స్ఫూర్తిగా వేడుకుం టున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో బిసి కార్పోరేషన్ డైరెక్టర్ అడ్వకేట్ దత్తు, మిత్ర బృందం రౌతుల నాగరా జు, జే.సి.పెన్నయ్య, ఎల్.వి. హరినాథ్, నాగేష్, వెంకటేష్, సురేష్, ముకుందరావు, ఆనందరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



.జోజోడే కుమార్‌కు శుభాకాక్షంలు తెలియజేస్తున్న లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి.

## సంక్షేమం అభివృద్ధి జగనన్న లక్ష్యం

### - గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

పెనుకొండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

సంక్షేమం అభివృద్ధి జగనన్న లక్ష్యం అనే ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని గురువారం కురుబండ్లపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామ సర్పంచు నాగమూర్తి, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది , వాలెంటీర్లతో కలిసి ప్రతి గడపగడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్ది వివరాలను వివరిస్తూ కార్యక్రమం సాగింది. అంతకు ముందు ఎమ్మెల్యే గ్రామ ప్రజలకి ఘన స్వాగతం పలికారు. ఏ ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యేని సాదర స్వాగతం పలుకుతూ, జగనన్న ప్రభుత్వంలో మేము లబ్ది పొందుతున్నామని, ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు చేరుతున్నాయి అని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ది పొందని వారికి ఎందుకు రాలేదని వివరిస్తూ, ప్రజల వ్యక్తిగత సమస్యలను సైతం తెలుసుకుని వాటిని అక్కడే అధికారుల సమక్షంలో పరిష్కారం చూపారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ గిరిజమ్మ, మండల కన్వీనర్ నాగలూరు బాబు, వైస్ ఎంపిపి రామాంజి నేయు లు, జడ్పిటిసి శ్రీరాములు, ఎంపిటిసిలు, సర్పంచులు, వైఎస్ఆర్ సిపి నాయకులు, సచి వాలయ కన్వీనర్, గృహ సారథులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే, జడ్పి చైర్మన్

## పేదవాని సొంతింటి కల నెరవేర్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

పేదవాడి సొంతింటి కలను నెరవేర్చాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యమని కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయితీ సున్నపు గుట్ట తాండా సర్వే నెంబర్ 470లో జగనన్న కాలనీల గృహ నిర్మాణాలకు ఎమ్మెల్యే గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న లే ఔట్లను ఏర్పాటు చేసి అర్హత కలిగిన ప్రతి పేద వాడికి ఇంటి పట్టాలు మంజూరు చేశామన్నారు. పట్టాలతోపాటు నిర్మాణాలు కూడా మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. కుల మతాలకు అతీతంగా , అర్హతే ప్రామానికంగా నిజమైన లబ్దిదారులకు లబ్ది చేకూరే విధంగా పట్టాలు పంపిణీ చేశామన్నారు. పేదవారికి అండగా ఉంటూ నిరంతరం పేదల కోసం శ్రమి ంచే ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డికి ప్రజలం దరి తరు పున ఎమ్మెల్యే ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి డిఓ సుధా మణి, ఎంపిపి అమర్ నాథ్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ షామీర్‌బాషా, జడ్పిటిసి, సర్పంచులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## పోతుల నాగేపల్లి భూ పరిహారంపై వస్తున్న కథనాలను ఖండిస్తున్నాం

### - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

శ్రీసత్యసాయిజిల్లా ధర్మవరం మండలం పోతుల నాగేపల్లి భూ పరిహారంపై ఇటీవల ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాల్లో వెలువడుతున్న కథనాలను ఖండిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభు త్వం రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు ఇళ్ళస్థలాలు ఇచ్చేందుకు మహాయజ్ఞం చేసిందని, 71,811.49 ఎకరాలను ఇళ్ళపట్టాల రూపంలో దాదాపు 30 లక్షల మందికి లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. ఈ భూముల మార్కెట్ విలువ రూ.75 వేల కోట్లకుపైగా ఉందని, ఇందులో భాగంగా ఇళ్ళపట్టాల కో సం 25,374.66 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ. 10,243 కోట్లను చెల్లించి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. భూమి కొనుగోలు చేసి న వారికి ఎప్పటికప్పుడు చెల్లింపులు కూడా చేపట్టిందని, అదే రీతి లో పోతుల నాగేపల్లిలో కూడా 90 మంది రైతులకు చెందిన 210 ఎకరాల అసైన్డ్ భూమిని ఇళ్ళపట్టాల కొరకు సేకరించడం జరిగిందన్నారు. ఈ అసైన్డ్ భూమి కోసం అధికారులు భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారాన్ని నిర్ణయించడం జరిగిందని, ఇందులో 38 మంది రైతులు పరిహారం కూడా తీసుకోవడం జరిగిందన్నారు. అయితే మిగిలిన రైతులు ఈ పరిహారాన్ని అంగీకరించక ఇందులో కొంత మంది కోర్టులో కేసు వేశారని, వివాదం ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉందన్నారు. ప్రభుత్వం మజూ రుచేసిన పరి హారం మొత్తం కూడా ఆర్‌డిఓ వద్దే ఉందని, ఈ వివాదం పరిష్కారం కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామన్నారు. ఈ వాస్తవాలను వక్రీకరించి తప్పుడు సమాచారాన్ని ప్రచురించడాన్ని ఖండిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

## ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోండి

శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లాలో ప్రజల అవసరాలకు ఎలాంటి కొరత రాకుండా ఇసుకను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికా రులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశిం చారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ ( నిర్వహించారు. ఈ సమావేశం నందు కలెక్టర్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న ఇసుక రీచ్‌లను ప్రజల అవసరాలకు, ప్రభుత్వ పనుల నిర్మాణాలకు కూడా సరిపడ ఇసుకను సేకరించి స్టాక్ పాయింట్‌లలో నిలువ ఉంచాల న్నారు. అనంతరం బత్తలపల్లి మండల పరిదిలోని దంపెట్ల, తాడిమర్రి మండల పరిధజలోని సిసి రేవుల్లో ఉన్న రెండు డిసిలిటేషన్ ఇసుక రీచ్‌లను కొత్తగా గుర్తించడంతో వాటికి కమిటీ సమావేశం ఆమోదాన్ని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆయా శాఖల ద్వారా అనుమతి పత్రాలు వచ్చిన తదుపరి రీచ్‌లు అందుబాటులోకి వస్తాయని, కలెక్టర్ స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్ట వలసిన బాధ్యత అధికారులపై ఉందన్నా రు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి రామకృష్ణప్రసాద్, గనుల శాఖ డిడి వై.నాగయ్య, ఎడి రామకృష్ణ, ఇరిగేష న్, ఇఇ ప్రతాప్, ఆర్.కె.ప్రసాద్, డిపిఓ విజయ్‌కుమార్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్‌ఇ రషీద్ ఖాన్, ఎంవిఐ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.



ఇసుక సరఫరాలపై అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

## 1229 మంది టీచర్లకు షోకాజ్ నోటీసులు జారీ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఉద్యోగుల ఆన్‌లైన్ హాజరులో ఆలస్యంగా హాజరు వేసిన 1229 టీచర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 26న దాదాపు 1229 మంది టీచర్లు ఈ నెల 26న ఆన్‌లైన్ యాప్‌లో సరియైన సమయములో తమ హాజరు నమోదు వెయ్యాలేదని సిఎస్ఇ ఐటి సెల్ వారు పంపిన నివేదికల ఆధారంగా ఈ విషయాన్ని గుర్తించడం జరిగిందన్నారు. పాఠశాల విధులు ఉదయం 7:45 గంటలకు ప్రారంభమైనప్పటికీ వీరంతా నిర్ణీత సమయంలోగా హాజరును ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. ఆలస్యంగా నమోదు చేశారు. ఈ విషయానికి సంబంధించి ఆయా టీచర్ల సంజాయిషిని వెంటనే లికిత పూర్వకంగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయమునకు పంపించవలసిందిగా ఆదేశించడ మైనది. హాజరు నివేదికల ఆధారంగా మీ పరిధిలోని సిబ్బంది అందరికీ నోటీసులను అందించి వారు హాజరు ఆన్‌లైన్‌లో ఆలస్యంగా నమోదు చేయడానికి గల కారణాలను మీ సిబ్బందితో సమీక్షించి మీ పరిశీలనా నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయమునకు పంపించవలసిందిగా డిప్యూటీ డీఈఓలు, ఎంఈఓలు, హెచ్ఎంలను ఆదేశించారు.

### డిఎస్‌సి-98 గైర్హాజరు అభ్యర్థుల కౌన్సిలింగ్‌కు నలుగురు హాజరు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు డిఎస్సీ-98 అభ్యర్థుల కౌన్సి లింగ్ గైర్హాజరైన 48 మంది అభ్యర్థులకు గురవుఆరం ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కౌన్సి లింగ్ నిర్వహించారు. ఈ కౌన్సి లింగ్ 48 మంది అభ్యర్థులు హాజరు కావాలసి ఉండగా కేవలం నలుగురు మాత్రమే హాజరు అయ్యారని, వీరికి కౌన్సి లింగ్ నిర్వహించి నియామక ఉత్తర్వులను అందజేసినట్లు డీఈఓ ఎం.సాయిరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిలు కృష్ణయ్య, ఉదయ్ భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉత్తర్వులు అందజేస్తున్న డీఈఓ ఎం.సాయిరామ్

### డిఎఫ్‌ఓను కలిసిన అపుస్మా నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి (డిఎఫ్ఓ) శ్రీనివాసురెడ్డిని గురువారం అపుస్మా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సమస్యలపై డిఎఫ్ఓ సానుకూలంగా స్పందించ డంతో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి, స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్, కె.రామిరెడ్డి, నాయకులు మధుసూ ధన్‌రెడ్డి, జలీల్, నాగరాజు, రామచంద్రారెడ్డి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కె.సుబ్బారెడ్డి, నగర కార్యదర్శి రవిశంకర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



డిఎఫ్ఓతో మాట్లాడుతున్న అపుస్మా నాయకులు

## ఆటోమోటివ్ పరిశ్రమల్లో గ్లోబల్ లీడర్‌గా కియా

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండ కేంద్రంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కార్ల తయారీ సంస్థ కియా ఇండియా, 2022-23 ఆర్థిక సంవత్సరంలో అత్యధిక మార్కెట్ వాటాను 7.4 శాతం నమోదు చేసి 95 దేశాలకు 2లక్షల ఎగుమతి మైలురాయిని అధిగమించి ఒక అద్భుతమైన ఫీట్‌ని నమోదు చేసింది. దేశంలో కార్యకలాపాలు ప్రారంభించిన కియా 4 సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలో వరుసగా మూడవ సంవత్సరం వాహనాల ఎగుమతులలో తిరుగులేని అగ్రగామిగా నిలిచిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కియా యొక్క ఎగుమతి సంఖ్యలకు సెల్టోస్ అగ్రగామిగా ఉంది. 1,35,885 యూనిట్లు 95 దేశాలకు పంపబడ్డాయి. దాని మార్కెట్ నాయకత్వాన్ని పునరుద్ఘాటించాయి. భారతదేశం వెలుపల జనాదరణ పెరుగుతోందని, అంతేకాకుండా మొత్తం అమ్మకాలలో సెల్టోస్ మొత్తం ఎగుమతులకు 68 శాతం, దేశీయ విక్రయాలకు 53 శాతం సహకారం అందించిందన్నారు. కియా సొనెట్, కియా కేరెన్స్ వరుసగా 54,406 యూనిట్లు, 8,230 యూనిట్లతో ర్యాంకుల్లో ఉన్నాయి. కంపెనీ గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 22 శాతం త్రైమాసిక ఎగుమతి అభివృద్ధిని నమోదు చేసింది. అలాగే గత 2022-23కి కూడా 44 శాతం అమ్మకాల అభివృద్ధితో ముగిసిందన్నారు. ఆవిష్కరణ శ్రేష్టత పట్ల కియా యొక్క అంకితభావం భారతదేశం, ప్రపంచ వ్యాప్తంగా ఆటోమోటివ్ పరిశ్రమలో గ్లోబల్ లీడర్‌గా తన స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు.

## రెడ్డి కార్పోరేషన్‌కు నిధులు అడగలేని అసమర్థులు రెడ్డి ప్రజాప్రతినిధులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏర్పాటు చేసిన రెడ్డి కార్పోరేషన్‌కు ఇప్పటి వరకు ఎలాంటి నిధులు కేటాయించలే దని ఈ నిధుల అంశంపై రెడ్డి ప్రచార ప్రతినిధులు జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమం త్రి దృష్టికి తీసుకెళ్లలేని అసమర్థులుగా మిగిలిపోయారని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే ంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 60 లక్షల పైచిలుకు రెడ్డి కులస్తులు వున్నారన్నారు. ప్రతి రాజకీయ పార్టీ అధికారంలోకి రాకముందు రెడ్లను ముందర పెట్టుకుని అధికారంలోకి వచ్చిన తరువాత రెడ్లను రాజకీయంగా, ఆర్థికంగా ఎదగకుండా చేస్తున్నారన్నారు. 90 శాతం రెడ్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్థికంగా చితికిపోయిన వారికి భరోసా ఇచ్చి ముందుకు నడిపించాల్సి న ప్రభుత్వాలు ప్రజా ప్రతినిధులు రెడ్లను చిన్నచూపు చూస్తున్నారన్నారు. రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు రెడ్లకు ఎటువంటి రుణాలు ఇవ్వలేదన్నారు. అసెంబ్లీలో అత్యధిక శాతం మంది వున్న రెడ్డి ప్రజాప్రతిని ధులు రెడ్డి కార్పోరేషన్‌కు నిధులు సాధించడంలో విఫలమయ్యారు. రెడ్డి కార్పోరేషన్‌కు నిధులు అడగలేదని అసమర్థులుగా రెడ్డి ప్రజాప్రతినిధులు వున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పోరేషన్‌కు నిధులు కేటా యించి ఉపాధి పెంపొందించుకునేందుకు రెడ్లకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రెడ్ల సమస్య లను తెలుసుకునేందుకు రెడ్ల ఐక్యతను పెంపొందించేందుకు రెడ్ల ఐక్య చైతన్యయాత్ర చేస్తున్నదని త్వరలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెడ్ల ఐక్య చైతన్యయాత్ర జరుగుతుందని తెలిపారు.